

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

బుధవారం 18 జూన్ 2025 పేజీలు 8


## బండి రామకృష్ణ పదవి స్వీకరణ మహోత్సవానికి తప్పక రావాలి

వివరాలు 8 లో













# ప్రాధాన్యత క్రమంలో ఎన్నికల హామీల అమలు



## తల్లికి వందనం పై విష ప్రచారం దారుణం : ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం, జూన్ 17, మేజర్ న్యూస్ :** ఎన్నికల హామీలను ప్రాధాన్యత క్రమంలో తమ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. స్కూళ్లు తెరిచే నాటికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్కూలు బ్యాగులు అందజేయడంతో పాటు, తల్లికి వందనం పథకం అమలు చేసి తల్లుల ఖాతాలో నిధులు జమ చేస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నప్పటికీ వారందరికీ ఈ పథకాన్ని వర్తింపచేసిన ఘనత దేశంలోనే తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఒకటో తరగతి విద్యార్థి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు ఈ పథకాన్ని అందిస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకాన్ని అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.8,700 కోట్లు కేటాయించినట్లు యార్లగడ్డ తెలిపారు. 2019 ఎన్నికల్లో ఇంట్లో ఎంతమంది విద్యార్థులున్నా అందరికీ అమ్మ ఒడి పథకాన్ని అందిస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటికి ఒక విద్యార్థికి ఇస్తూ కేవలం 42 లక్షల మంది విద్యార్థులకు మాత్రమే ఈ పథకాన్ని అందించారని, ఈ విధంగా విద్యార్థులను తల్లిదండ్రులు మోసం చేశారని విమర్శించారు. తల్లికి, చెల్లికి గౌరవం ఇవ్వలేని వ్యక్తి తల్లికి వందనం కార్యక్రమం పై అవాకులు చవాకులు పేలటం దారుణమన్నారు. తల్లికి వందనం కార్యక్రమం పై వైసీపీ అధ్యక్షుడితో సహా పేటీఎం బ్యాచ్ చేస్తున్న విష ప్రచారాన్ని యార్లగడ్డ ఖండించారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి నిధులు ఎప్పుడు వస్తాయో తెలియక విద్యార్థులు తల్లిదండ్రులు ఎదురు చూస్తూ ఉండేవారని గుర్తుచేశారు. విద్యార్థులకు ఇచ్చే చిక్కీలు కోడిగుడ్లలో సైతం కమిషన్ దండుకున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి ఈ పథకాన్ని వర్తింపచేయటం జగన్మోహన్ రెడ్డికి మింగుడు పడటం లేదన్నారు. గత ప్రభుత్వము కన్నా తమ ప్రభుత్వం సామాజిక పెన్షన్ల రూపంలో ఏడాదికి రూ. 13వేల కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికిరూ. 6,500కోట్లు, మత్స్యకార భరోసా పథకానికి రూ. 150 కోట్లు నిధులు అదనంగా ఇవ్వడంతో పాటు కొత్తగా ఏడాదికి మూడు సిలిండర్లు పథకానికి రూ. 2,600కోట్లు చొప్పున ఏడాదికి 20 వేల కోట్ల రూపాయలు అదనంగా ఇస్తున్నట్లు యార్లగడ్డ గణాంకాలతో సహా వివరించారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. గత ఐదేళ్ల అరాచక పాలనతో అభివృద్ధిలో అట్టడుగు చేరిన రాష్ట్రంలో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతూనే, సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తూ ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు.

# సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ బైక్ ర్యాలీ

**నందివాడ,మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్మార్ట్ మేటర్లను వ్యతిరేకిస్తూ పార్టీ కార్యాలయం దగ్గర నుండి బైక్ ర్యాలీని నీలం మురళీకృష్ణ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈనెల 12వ తేదీ నాటికి సంవత్సరం నాటికి పూర్తయిందని సిపిఎం నాయకులు తెలిపారు. గత ప్రభుత్వం కన్నా మెరుగైన పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో విద్యుత్ బారాల పేరుతో సుమారు 15 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపిందని సిపిఎం నాయకులు విమర్శించారు. గత ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్ల పేరుతో ఆదాని దగ్గర ఒప్పందాన్ని చేసుకున్న కూటమి ప్రభుత్వం ఆదానికి భయపడి ఈ రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల బిగించడానికి సిద్ధమైందన్నారు. గత ప్రభుత్వ కాలంలో స్పాట్ మీటర్ల మీద తెలుగుదేశం నాయకులు లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఆంధ్ర రాష్ట్రంలో మాట మీటర్లను ఏర్పాటు చేస్తే వాటిని ధ్వంసం చేయమని రాష్ట్ర ప్రజానీకానికి పిలుపు ఇచ్చారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగానే స్మార్ట్ మీటర్లు బిగించడానికి ముందుకు రావడం ఏవిధంగా సమంజసమైనదో ఒకసారి ఆలోచించుకోవా లని సిపిఎం నాయకులు ఈ ప్రభుత్వ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం గుడివాడ పట్నాలలో అమృత నగరాలు గా పేర్కొనే ఈ నెల నుండి స్మార్ట్ మీటర్స్ బిగించడానికి సిద్ధం కావడం కూటమి ప్రభుత్వాన్ని తగదని సిపిఎం నాయకులు విమర్శించారు. వాట్ మీటర్ల పై విద్యుత్ వారాలపై సిపిఎం పార్టీ కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గుడివాడ పట్టణంలో ప్రజలను చైతన్యవంతం చేయడానికి బైక్ యాత్ర నిర్వహించారు అన్నారు. ప్రజలకు వివిధ ప్రదేశాల్లో కరపత్రాలు కూడా పంచడం జరుగుతుందన్నారు. రాబోయే కాలంలో కూడా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులను వ్యక్తులను కలుపుకొని ప్రజానీకానికి కార్మిక వర్గానికి వ్యాపారస్తులకు విస్తృతంగా ప్రచారం చేసి స్మార్ట్ మీటర్ల విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో బిగించడానికి వ్యతిరేకిస్తామని మరో విద్యుత్ పోరాటానికి సిద్ధంగా వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వరరావు,శీలం నారాయణరావు, కోసూరి శివ నాగేంద్రం, కళ్ళ వెంకటేశ్వరరావు, రక్షణ స్వామి జిల్లా కమిటీ సభ్యులు ఆర్ సి పి రెడ్డి, బోరా సుబ్రహ్మణ్యం నగేష్, బేత శ్రీనివాసరావు, మాజేటి శ్రీనివాసరావు, ధనశ్రీ మేడంకి వెంకటేశ్వరరావు, వాకా రామచంద్రరావు, గుడివాడ పట్టణ నాయకులు సిహెచ్ శివ,ఆర్ కొండ, పి రజిని, లంక సురేంద్ర, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు రావాలి






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వ తరపున అన్ని విధాల సహకరిస్తామని, జిల్లాను పారిశ్రామికంగా అగ్ర పదంలో నిలిపేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు అవకాశాలను అందిపుచ్చుకొని పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పెనమలూరు మండలం తాడిగడప వందదుగుల రోడ్డు లోని అన్నే కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పేందుకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాల సహకారం అందించి ప్రోత్సహిస్తామన్నారు. పారిశ్రామికవేత్తలకు జిల్లాస్థాయిలో ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే వాటిని పరిష్కరించి త్వరితగతిన అనుమతులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామన్నారు. అదే రాష్ట్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు అన్ని విధాల కృషి చేస్తామన్నారు. రుణాల రీ షెడ్యూల్ ఎవరికైనా అవసరం అయితే జిల్లా జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాల సాయం చేస్తామని, ఈ విషయమై ఎవరైనా సరే తనను నేరుగా కలవచ్చని చెప్పారు. ఒక పరిశ్రమ రావాలంటే మామూలు విషయం కాదని వచ్చాక కూడా అది నిలదొక్కుకొని ముందుకు సాగాలంటే చాలా గొప్ప విషయం అన్నారు. పరిశ్రమలు నెలకొల్పే విషయం పైన అమెరికా ఇజ్రాయిల్ రెండు దేశాల మధ్య పెట్టుబడులు, మార్కెటింగ్ సౌకర్యం, సామర్థ్యాలను సోదాహరణంగా వివరించారు. అవసరమైతే ఆటోనగర్లో వ్యాపారవేత్తలందరూ ఒక కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి పారిశ్రామిక సమ్మేళనం గాని సదస్సు గాని నిర్వహిస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పారిశ్రామికవేత్తలతో మమేకమై వారి అభిప్రాయాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను అధిగమించేందుకు అన్ని విధాల కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ జిల్లాను పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు స్థలం గాని ఇతర అనుమతులు గానీ త్వరితగతిన ఇచ్చేందుకు తమ వంతు చేయూత అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు ఇలాంటి వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు జిల్లా కలెక్టర్ ని ఎంతగానో అభినందించారు. తమ సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఉయ్యూరు ఆర్డీఓ బిఎస్ హేళ షారూన్, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పి భాస్కరరావు, కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ చైర్ పర్సన్ వి నాగలక్ష్మి, అధినేత శ్రీనివాస సతీష్, ఏపీ ఎం ఎస్ ఎం ఈ సంఘం అధ్యక్షులు బయాన వెంకటరావు, ఏపిసిడిసిఎల్ సిఎండి అన్నే శివనాగేశ్వరరావు పలువురు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధికి నిర్దేశిత నమూనాలు ఉండకూడదు

## ఎం ఎస్ డి ఈ సహాయ మంత్రి జయంత్ చౌదరి




**అమరావతి, జూన్ 16, మేజర్ న్యూస్ :** హైదరాబాద్‌లోని కన్హా శాంతి వనంలో నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ (ఎం ఎస్ డి ఈ ) నిర్వహించినకౌశల్ మంథన్ ప్రాంతీయ వర్క్‌షాప్‌లో నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖగౌరవనీయ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) జయంత్ చౌదరి మాట్లాడుతూనైపుణ్యాభివృద్ధిలో కఠినమైన, ఒకే పరిమాణానికిసరిపోయే విధానాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. నైపుణ్యాభివృద్ధికి నిర్దేశిత నమూనాలు ఉండకూడదు అని ఆయన సూచించారు. రాష్ట్రాలు తమ స్థానిక ఆర్థిక అవసరాలకుఅనుగుణంగా, ఆకాంక్షలకు తగినట్లుగా పరిష్కారాలను రూపొందించడానికి తోడ్పాటు నందించాలన్నారు. అప్పుడే అర్థవంతమైన ప్రభావాన్ని, స్థిరమైన పరివర్తనను సృష్టించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రతిపాదించబడిన ఐదు కేంద్రాలలో –హైదరాబాద్, చెన్నైలోని నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఎన్ఎస్టీఐలు) – రెండు కొత్త ఎక్సలెన్స్ సెంటర్‌లను ఏర్పాటుచేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ప్రభుత్వ యాజమాన్యంలోని ఐటీఐలకు జవాబుదారీతనం, నాణ్యత, పనితీరు ఆధారిత ఫలితాల సంస్కృతినిపెంపొందించడానికి బలమైన గ్రేడింగ్, అసెస్‌మెంట్‌ఫ్రే మ్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి ప్రతిపాదించారు. హైదరాబాద్‌లో జరిగిన కౌశల్ మంథన్ ప్రాంతీయ వర్క్‌షాప్ ఫలితాల ఆధారిత నైపుణ్యం కోసంకేంద్రం–రాష్ట్ర సహకారాన్ని మరింతగా పెంచడం, స్థానికనైప ుణ్య అభివృద్ధిని జాతీయ ప్రాధాన్యతలతో సమలేఖనం చేయడం, వికసిత్ భారత్ ఏ2047 లక్ష్యం ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి సారించింది. జాతీయ ఐటీఐ అప్‌గ్రేడేషన్ పథకం అమలు, ఎక్సలెన్స్ సెంటర్ల నిర్వహణ, స్కిల్ ఇండియా డిజిటల్ హబ్‌ను ఉపయోగించుకోవడం, అప్రెంటిస్‌షిప్ స్వీకరణను మెరుగుపరచడం, విద్య,వ్యవస్థాపకతతో నైపుణ్యాన్ని అనుసంధానించడంపై చర్చలు జరిగాయి. ఈ వర్క్‌షాప్‌లోదక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల గౌరవనీయ మంత్రులు, నైపుణ్యాభివృద్ధి ప్రధాన కార్యదర్శులు, ఉపాధి, శిక్షణ డైరెక్టర్లు, ఆర్డీయస్డీఈల నుండి ప్రాంతీయ డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్జనరల్‌లు, సాంకేతిక నిపుణులు సహా 120o మంది పాల్గొన్నారు.



## గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతం చేసి పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో గృహ నిర్మాణ పురోగతిపై మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణ పురోగతి సంతృప్తి స్థాయిలో లేదని, కాంట్రాక్టర్లు, లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. గత 15 రోజుల కిందట గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షించి అధికారులకు లక్ష్యాలు నిర్దేశించినప్పటికీ చాలా మండలాల్లో అనుకున్న స్థాయిలో పురోగతి లేదన్నారు. వచ్చే జూలై మాసం మొదటి వారంలో మరల సమీక్షిస్తామని, ఆ లోపుగా వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణాలను ముందుకు తీసుకువెళ్లి పూర్తి చేయాలన్నారు.ప్రస్తుతం జిల్లాలో గోడల(లింటల్) స్థాయిలో( ఎల్ ఎల్ )8,079 ఇళ్లు, పైకప్పు స్థాయిలో (ఆర్ ఎల్) 2,109 ఇళ్లు, రూఫ్ కాస్టింగ్ (ఆర్ సి) స్థాయిలో 446 ఇళ్లు ఉన్నాయని తెలిపారు.గుడివాడ, గూడూరు, నందివాడ, పెదపారుపూడి, కోడూరు, పామర్రు, ఉయ్యూరు అర్బన్, మొవ్వ, చల్లపల్లి, అవనిగడ్డ మండలాలు పురోగతిలో చాలా వెనుకబడ్డాయని, మండల ప్రత్యేక అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి సారించి పురోగతిలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి వెంకట్రావు, మండల ప్రత్యేక అధికారులు జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద కుమార్, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, డీఎస్ఓ వి పార్వతి, ఆర్ఐవో సాల్మన్ రాజు, పలువురు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ సంస్థ డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత కన్నా నాగరాజుకు పరామర్శ



**నాగాయలంక మేజర్ న్యూస్ :** మంగళవారం ఉదయం నాగాయలంక మండలం ఎదురుమొండిలో నాగరాజు మాతృమూర్తి కన్నా ముత్యాలమ్మ (65) భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ముత్యాలమ్మ మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సీనియర్ నాయకులు వర్రె రాంబాబు, కూటమి నాయకులు నివాళులు అర్పించారు.
**ఎమ్మెల్యే సంతాపం:** మాజీ జడ్పీటీసీ కన్నా నాగరాజు మాతృమూర్తి కన్నా ముత్యాలమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పడవ బోల్తా పడి ప్రమాదవశాత్తు చనిపోయిన వ్యక్తుల కుటుంబాల్ని పరామర్శించిన చైర్మన్ చిలకలపూడి



**నాగాయలంక మేజర్ న్యూస్ :** చేపల వేటకు వెళ్లి పశ్చిమగోదావరి జిల్లా అంతర్వేది వద్ద పడవ బోల్తా పడి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయిన తుమ్ము పోతురాజు. నాగిడి రాము. భౌతిక కాయాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచిన ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు. చైర్మన్ చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5000 వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందించారు. అంతేకాకుండా చనిపోయిన వారి కుటుంబాలను అన్ని విధాలుగా వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు పెద్దలు మండలి బుద్ధ ప్రసాద్‌తో మాట్లాడి ప్రభుత్వం నుండి రావాల్సిన నష్టపరిహారం త్వరగా అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పాపారావు తో పాటు అంద్రాజు శ్రీనివాసరావు అవనిగడ్డ వెంకటేశ్వరరావు ఆంజనేయులు సువర్ణ రాజు రామ్మోహన్ శేఖర్ ఉన్నారు..

## సీపీఎం నేత కామ్రేడ్ కూరపాటి మృతి



**మొవ్వ (జూన్ 17) మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, ఏపీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి కామ్రేడ్ కూరపాటి కృష్ణమూర్తి (85) అనారోగ్యంతో ఆయన స్వగ్రామమైన వేములమడలో మంగళవారం తుది శ్వాస విడిచారు. కామ్రేడ్ కృష్ణమూర్తి మృతికి సిపిఎం పార్టీ మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు, పలువురు సిపిఎం పార్టీ నేతలు సంతాపాన్ని ప్రకటించారు.

## మృతుల కుటుంబాలకు వెంకట్రామ్ పరామర్శ...





నాగాయలంక మేజర్ న్యూస్ : స్వగ్రామాలకు చేరుకున్న మత్స్యకారుల భౌతిక కాయాలకు నివాళులు అర్పించిన మండలి వెంకట్రామ్. కోనసీమ జిల్లా అంతర్వేదిలో పడవ బోల్తా పడిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారుల భౌతికకాయాలు స్వగ్రామాలకు చేరుకున్నాయి. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మంగళవారం ఉదయం నాగాయలంక మండలం గుల్లలమోదలో నాగిడి రాము (25) భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఇదే ప్రమాదంలో గాయపడిన రాము తండ్రి నాగిడి వెంకటేశ్వరరావును పరామర్శించారు. అనంతరం సంగమేశ్వరం గ్రామంలో తమ్ము పోతురాజు (65) భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. పడవ బోల్తా ఘటనలో మృతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయం సాధ్యమైనంత వేగంగా అందించేందుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషి చేస్తున్నారని వెంకట్రామ్ తెలిపారు. ఆయన వెంట కూటమి నాయకులు ఉన్నారు...

## శ్రీకాకుళంలో అత్కురి ఫణి కుమార్ కుటుంబసభ్యులను పరామర్శించిన టీడీపీ నేతలు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో ఇటీవల మరణించిన ఆత్కూరి ఫణి కుమార్ కుటుంబసభ్యులను అవనిగడ్డ నియోజకవర్గం తెదేపా పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, దివి మార్కెట్ యార్డ్ చైర్మెన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఘంటసాల మండల టీడీపీ అధ్యక్షులు తుమ్మల చౌదరీ బాబు, నాగాయలంక మండలం తెలుగు యువత అధ్యక్షులు మేడికొండ విజయ్‌లు మంగళవారం శ్రీకాకుళంలోని వారి స్వగృహంలో పరామర్శించారు. తెదేపా నేతలు వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంసభ్యులకు అన్న విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వెంట రాష్ట్ర తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), సర్పంచ్ ముప్పానేని రవిప్రసాద్, కొడాలి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అత్తలూరి గోపిచంద్, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, జనసేన అధ్యక్షులు కొండవీటి నాని, మాజీ ఎంపీటీసీ సీతారామరాజు, గోపు రఘువారజు, మత్తి శ్రీను, నాగేశ్వరరావు, గోపు శివ, ముదిరాజ్ యువత తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ డ్రైవర్ హత్య!

## అదుపులో అనుమానితులు



**గుడ్లవల్లేరు జూన్ 17 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం, కౌతరం శివారు, పసుభొట్లవాని పాలెంలో ట్రాక్టర్ డ్రైవర్ రేమల్లి వెంకట్రావు హత్యకు గురైనట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం గ్రామంలోని రోడ్డు పక్కన గాయాలతో వెంకటరావు విగతజీవిగా పడుండటాన్ని గుర్తించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. వెంకట్రావుకు, తను డ్రైవరుగా పనిచేస్తున్న ట్రాక్టర్ యజమానితో సోమవారం రాత్రి మద్యం మత్తులో జరిగిన గొడవే హత్యకు కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న గుడ్లవల్లేరు పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ లతో వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టగా గుడివాడ డిఎస్పీ ధీరజ్ వినీల్ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న బంధువులు, దళిత నాయకులు ముమ్మాటికీ వెంకటరావుది హత్యేనని, పారదర్శకంగా దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలనే డిమాండుతో ఫిర్యాదు చేస్తూ అనుమానితులను అదుపులోకి తీసుకునేవరకు మృతదేహంను పోస్టుమార్టంకు తరలించకుండా అడ్డుకున్నారు. దీంతో అనుమానితులను అదుపులోకి తీసుకుంటున్నామని, సంయమనంతో వ్యవహరించి విచారణకు సహకరించాలంటూ డిఎస్పీ ధీరజ్ బంధువులు, నాయకులను అనునయించి మృతదేహంను గుడివాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులు, రాష్ట్ర బిఎస్పీ నాయకులు పెగ్గెం ప్రసాద్, బామ్ సెఫ్ కేడర్, రాష్ట్ర ఎస్సీ ఉద్యోగుల సంఘ నాయకులు కోండ్రు శ్రీనివాసరావు, జిల్లా మాల మహానాడు నాయకులు కోటే రామ్ నాథ్, పంతగాని సురేష్, దోవ గోవర్ధనరావు, దాసరి భాను, మండల మాల మహానాడు నాయకులు బేతాళ దేవసహాయం, కొనాల ప్రసాద్, మేకల అనిల్, జైభీమ్ కంచర్ల ప్రకాష్, మద్దాల జోజి తదితర దళితులు 100 మంది స్టేషనుకు చేరుకుని కేసు నమోదుచేసి, విచారణచేసి, న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ట్రాక్టర్ యజమానిని, మరో ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు, పోస్టుమార్టం బుధవారం జరుగుతుందని గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.



## సోలార్ విద్యుత్ వినియోగం మరింత పెరగాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సోలార్ విద్యుత్ వినియోగం మరింత పెరగాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో పీఎం సూర్య ఘర్ కరపత్రాన్ని విద్యుత్ శాఖ అధికారులు ఆవిష్కరింప చేశారు. సబ్ డివిజన్ పరిధిలో వంద ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే చేతులమీదుగా కేక్ కట్ చేయించి పంచిపెట్టారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం సోలార్ విద్యుత్ వినియోగం పెంచేందుకు అందిస్తున్న సబ్సిడీ సద్వినియోగం చేసుకుని ప్రజలు తక్కువ ఖర్చుతో విద్యుత్ పొందాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ గురించి గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ తెలిసేలా ప్రచారం చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ డీఈ ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో వందవ సూర్య ఘర్ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ గృహం కావటం విశేషం అన్నారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తమ గృహానికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయటం ద్వారా నియోజకవర్గంలో పీఎం సూర్య ఘర్ వినియోగదారుల సంఖ్య మరింతగా పెరిగేందుకు స్ఫూర్తిని ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ ఎస్.వీ.వీ సత్యనారాయణ, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అశ్వరావు పాలెంలో యోగా దినోత్సవం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్య భారతి కృష్ణాజిల్లా అవనిగడ్డ శాఖ ఆధ్వర్యంలో అశ్వరావు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం యోగా కార్యక్రమాలు నిర్వహించారు. యోగా వలన ఆరోగ్యంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని వివరించారు.యోగా వారోత్సవాలు సందర్భంగా ఈ కార్యక్రమం ఆరోగ్య భారతి కృష్ణా జిల్లా అధ్యక్షులు డా.గుడిసేవ విష్ణు ప్రసాద్ ఆరోగ్య భారతి కృష్ణాజిల్లా ప్రథమ చికిత్సా ప్రముఖ్ డాక్టర్ వంగర శేషగిరిరావులు పాఠశాల విద్యార్థులతో యోగా చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జల యోగా ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే





**నాగాయలంక మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలు పురస్కరించుకొని నాగాయలంక శ్రీరామపాద క్షేత్రం పుష్కర ఘాట్ వద్ద కృష్ణానదిలో ఈ నెల 18వ తేదీ నిర్వహించబోయే జల యోగా ఈవెంట్ ఏర్పాట్లను అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ పరిశీలించారు. మంగళవారం మధ్యాహ్నం కృష్ణానది పుష్కర ఘాట్ వద్ద అధికారులు చేస్తున్న ఏర్పాట్లపై క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముప్పిరిశెట్టి హరనాథ్, మండవ బాలవర్ధిరావు, తలశిల రఘుశేఖర్, ఆయుష్ విభాగం వైద్యాధికారులు, మత్స్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది "రా కార్యక్రమంలో రైతులకు సూచనలు




**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధి లోని అచ్చంపల్లి గ్రామం లో గ్రామ సర్పంచ్ గాజుల నాగ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో, ఘంటసాల ఏవో కే పద్మజారాణి అధ్యక్షతన పొలం పిలుస్తుంది రా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అనంతరం పొలాలలోకి వెళ్లి నారుమడులను పరిశీలించి శాస్త్రవేత్తలు తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. మొవ్వ ఏడిఏ శ్యామల, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వెంకటలక్ష్మి, అగ్రికల్చరల్ అసిస్టెంట్ సిహెచ్ సాయి గణేష్, రైతులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యం




### ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపీనాయక్

**కంచికచర్ల జూన్ 17 మేజర్ న్యూస్ :** తల్లికి వందనం పథకం పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యం అని ఎన్టీఆర్ జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు గోపీనాయక్ ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్టీఆర్ జూనియర్ కళాశాల వద్ద మంగళవారం నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గోపీనాయక్ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా తల్లికి వందనం పథకం పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం కూటమి ప్రభుత్వానికి సిగ్గు చేటు అన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో కుటుంబంలో ఒకటి నుంచి 12వ తరగతి చదువుతున్న ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం కింద 15 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అధికారంలోకి వచ్చి 2024-25 సంవత్సరం సంబంధించి తల్లికి వందనం పథకం బురిడీ కొట్టించి తల్లిదండ్రులను మోసం చేశారన్నారు.ప్రస్తుతం 2025 -26 సంవత్సరానికి సంబంధించి 15 వేల ఇస్తామని తల్లుల అకౌంట్ లోకి 13 వేల రూపాయలు జమ చేసి 2 వేల రూపాయలు స్కూలు కాలేజీల అభివృద్ధి పనుల కోసం మినహాయింపు ఇస్తున్నట్లు కొత్త విధించటం అమానుషమన్నారు. 2 వేలు కలెక్టర్ ఖాతాలో వేస్తామని ప్రభుత్వం ప్రకటించడం చూస్తుంటే వారే ఇచ్చి వారే లాక్కుంటే ఇవ్వడం దండగని అన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థుల వద్ద వసూలు చేసే డబ్బును ఆ విద్యా సంస్థల అభివృద్ధి ఉపయోగిస్తుందా అంటే ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలను అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వానిదా అని ఎద్దేవా చేశారు.దానితోపాటు అనేక అసంబద్ధ నిబంధనలు పేరుతో విద్యార్థుల సంఖ్యను కుదింపు చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు.కరెంటు 300 యూనిట్లు వినియోగిస్తే అర్హులు కారు అనే నిబంధనలను గతంలో ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు వ్యతిరేకించాలని చెప్పి మరి ఇప్పుడు అతను అధికారంలోకి వచ్చి అదే నిబంధనలను కొనసాగించడం ఏమిటని ప్రశ్నించారు. దానితోపాటు ఫోర్ వీలర్ వెహికల్ నిబంధనలను తీసివేయాలని వారు డిమాండ్ చేశారు.ఒక కుటుంబంలో పాఠశాల డిగ్రీ చదివే విద్యార్థులు ఉంటే ఒకరికి మాత్రమే పథకం వర్తిస్తుందని ఇంట్లో ఎంత మంది ఉంటే ఎంతమందికి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేడు ఫీజు రియంబర్స్మెంట్ కి లింకు పెట్టడం సరికాదని అన్నారు.ఏదైతే ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీకి అనుగుణంగా 15వేల రూపాయలు చొప్పున ఇవ్వాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.అలాగే జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ కాజా,తులసి, వరలక్ష్మి,దీపిక తదితర నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కూటమి పాలనకు ఆకర్షితులవుతున్న ప్రజానీకం

**నందిగామ, జూన్ 17, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్‌లో ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో కంచికచర్ల మండలం వేములపల్లి గ్రామం నుంచి వైయస్సార్ పార్టీని వీడి కూటమి పాలనకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసిన వేముల నాగరాజు వేముల మహేష్ వేముల మల్లేశ్వరరావు నల్లబోతుల బాలస్వామి, ఆంజనేయులు, వారి అనుచరులతో కలిసి 52 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలోకి విచ్చేయగా కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, స్థానిక కూటమినేతలతో కలిసి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ గత పాలకులు దాచుకోవటం దోచుకోవటం అనే సిద్ధాంతంతో రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టేశారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధిని అటకెక్కించారు, రాష్ట్ర ప్రజలు విధ్వంసకర రాక్షస పాలనకు చరమగీతం పాడి కూటమి ప్రభుత్వాన్ని అత్యంత మెజారిటీతో గెలిపించారు.వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులలో ఉన్న సూపర్ సిక్స్ హామీలల్లో భాగంగా ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీలోకి విచ్చేసిన ప్రతి ఒకరిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను.




## కళాశాల బాలికల వసతిగృహం ప్రారంభించిన ఎమ్మెల్యే

### నియోజకవర్గంలో హాస్టల్ అభివృద్ధి చేశాం

### నియోజకవర్గంలో తల్లికి వందనం పథకం ద్వారా రూ.35,20,20,000లు లబ్ధి.



**నాగాయలంక మేజర్ న్యూస్:** డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ ట్రస్ట్ నిధులు రూ.2 కోట్ల 64 లక్షల 98 వేలతో నియోజకవర్గంలో 18 వసతి గృహాలు అభివృద్ధి చేసినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం నాగాయలంకలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో నూతనంగా ఏర్పాటు చేసిన కళాశాల బీసీ బాలికల వసతి గృహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పెడనలో ఖాళీగా ఉన్న బీసీ బాలికల వసతి గృహాన్ని అడిగిన వెంటనే నాగాయలంకకు తక్షణమే మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి ధన్యవాదములు తెలిపారు. ఈ హాస్టల్ భవనానికి డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ నిధులు రూ.15.50 లక్షలతో మరమ్మతులు చేసి పెయింటింగ్ వేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించిన కె.చంద్రశేఖర్

**కంచికచర్ల జూన్ 17 మేజర్ న్యూస్ :** స్థానిక అగ్నిమాపక కేంద్రాన్ని రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె చంద్రశేఖర్ మంగళవారం సందర్శించారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులు అగ్నిమాపక శాఖ ఆధునీకరణ కోసం కేటాయించడం జరిగిందని తెలిపారు. అందులో మొదటి విడుదల 75 కోట్లు మంజూరు చేయటం జరిగిందని ఈ నిధులు అగ్నిమాపక శాఖ ఆధునీకరణ కోసం, కొత్త స్టేషన్ల నిర్మాణం, కొత్త వాహనాలు, ముఖ్యమైన సామాగ్రి కొనుగోలు చేసి ప్రజలకు మరింత సేవ చేసేందుకు శాఖ డీజీ మద్ది రెడ్డి ప్రతాప్ ఐపీఎస్ మంచి ప్రణాళికతో ప్రజలకు మరింత సేవలందించేందుకు నిమగ్నమయ్యారని తెలిపారు. అలాగే సిబ్బంది సమస్యలను కూడా వారి దృష్టికి తీసుకువెళ్తానని వివరించారు. అనంతరం చంద్రశేఖర్ ను అగ్నిమాపక అధికారి సిబ్బంది శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల అగ్నిమాపక అధికారి ఏ శివారెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఏడుకొండలు, జిల్లా అధ్యక్షులు రెట్ల నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ జి రాజశేఖర్, హోంగార్డు అసిస్టెంట్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వృత్తి పన్ను కచ్చితంగా వసూలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేటు యాజమాన్య కార్యాలయాలు విద్యాసంస్థల్లో తప్పనిసరిగా వస్తు సేవలు నన్ను (జీఎస్టీ) వృత్తి పన్ను కచ్చితంగా వసూలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ ఐ.హేమతో కలిసి జిల్లా అధికారులతో వస్తు సేవల పన్ను, వృత్తి పన్ను వసూలు పై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాణిజ్య శాఖ వసూలు చేసే రెవెన్యూ ద్వారానే పౌరులకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవడంతోపాటు ఉద్యో గులకు ప్రతినెలా జీతం వస్తుందన్నారు. ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు సరిగా వసూలు కాక రావాల్సిన ఆదాయం తగ్గిపోతోందని, అధికారులు అందరూ కలిసికట్టుగా పనిచేసి వస్తు సేవల పన్ను, వృత్తి పన్ను సక్రమంగా వసూలు చేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అత్యంత ప్రాధాన్యత నిచ్చి తరచూ వాణిజ్య పనుల శాఖ అధికారులతో పన్నుల వసూలు పటిష్టంగా అమలు జరిగేలా సమీక్షిస్తున్నాం న్నారు. వస్తు సేవల పన్ను( జీఎస్టీ )ఎగవేతదారుల జాబితాను వాణిజ్య పనుల శాఖ అధికారులు అందిస్తారని, ఆ జాబితా మేరకు జిల్లా వ్యాప్తంగా తహసీల్దారులు వారి పరిధిలో రెవెన్యూ వసూలు చట్టం(రెవెన్యూ రికవరీ ఆర్ యాక్ట్) ప్రకారం వసూలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అన్ని బ్యాంకులకు పన్ను ఎగవేతదారుల జాబితాను అందిస్తామని వారు కూడా వారి బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసి పన్ను బకాయిలను వసూలు చేసేందుకు అన్ని విధాల సహకరించాలన్నారు. జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల సమితి సమావేశంలో కూడా ఈ విషయం చర్చకు తీసుకురావలన్నారు. జిల్లాలో 177 ప్రభుత్వ శాఖలు ఉండగా కేవలం 84 శాఖలు మాత్రమే జివిస్టి టిడిఎస్ ఫైలింగ్ జరుగుతుందని మిగిలిన 93 శాఖల్లో కూడా టిడిఎఫ్ ఫైలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రైవేటు విద్యాసంస్థల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల నుండి కూడా ప్రతి నెల వృత్తి పన్ను వసూలు అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పరిశ్రమల యూనిట్లలో పనిచేసే ఉద్యోగుల వివరాలను జిఎం డిఐసి వాణిజ్య పన్నుల శాఖకు పంపాలన్నారు. తద్వారా ఆ ఉద్యోగులందరి నుండి వృత్తి పన్ను వసూలు అయ్యేందుకు కృషి చేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీల పరిధిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది నుండి కూడా వృత్తి పన్ను వసూలు చేయాలన్నారు. వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు క్షేత్రస్థాయిలో అన్ని విధాల చేయూతనందించి సంబంధిత పన్నులు సక్రమంగా వసూలు అయ్యేలా అధికారులందరూ చొరవ చూపాలన్నారు. ఇసుక, చిప్స్ వంటి గనులు భూగర్భ వనరులను అక్రమంగా రవాణా కాకుండా నిరోధించాలని తప్పనిసరిగా వాటిపై జివిస్టి వసూలు అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇనుము, సిమెంటు సరఫరా చేసే కాంట్రాక్టర్ల నుండి తప్పనిసరిగా జివిస్టి వసూలు అయ్యేలా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు జిల్లా పరిషత్ సీఈవో నిరంతరము కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేస్తున్నారని, వారు టీడీఎస్ తగ్గింపులు చేస్తున్నారా లేదా ఇకపై తప్పనిసరిగా పర్యవేక్షించాలన్నారు. చాలామంది పంచాయతీ కార్యదర్శులు టిడిఎస్ తగ్గించుకోకుండా చెల్లింపులు చేస్తున్నారన్నారు. ఇకపై ప్రతి పంచాయతీ కార్యదర్శి ఇకపై ప్రతినెల 10వ తేదీ లోగా జివిస్టి టిడిఎస్ ఫైలింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. ఇందుకోసం వాణిజ్య పనుల శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేకంగా శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఏసిటీవో వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ.రమణ రావు, డి టి ఓ జి.మనీషా, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి ఎస్. వెంకట్రావు, ఎల్డీఎం సి.రవీంద్ర రెడ్డి, జిల్లా రిజిస్ట్రారు ఎంఎస్ గోపాలకృష్ణమూర్తి, ఆర్డీవో కే స్వాతి, ఆర్డబ్ల్యూఎస్. ఆర్ అండ్ బి ఈ ఈలు నటరాజు,లోకేష్, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, మచిలీపట్నం మునిసిపల్ సహాయ కమిషనర్ గోపాలరావు, డిసిహెచ్ ఎస్. డాక్టర్ ఏవి శేషు కుమార్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం : కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా, ఆరోగ్యం పై అధిక నిధులు ఖర్చుపెడుతోందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. యోగాంధ్రా మాసోత్సవాలులలో భాగంగా మంగళవారం విశ్వవిద్యాలయంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూరు శాతం అక్షరాస్యత, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. 140 కి పైగా దేశాలు యోగా ను ఆచరిస్తున్నాయన్నారు. రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ ప్రాచీన యోగ కు అత్యంత ప్రాధాన్యత నిచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తుండటం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష మాట్లాడుతూ యోగా ను సందర్భానుసారం కాకుండా నిరంతరం పాటించాలన్నారు. తొలుత ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్. ఎం శ్రావణి యోగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీ




లో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. శేషారెడ్డి డా. కవిత డా. స్వరూప, డా. రవి, పిడి పి. గోపి, పలువురు ఆచార్యులు సహాయ ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు పామర్రులో జాబ్ మేళా..

## నియోజవర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలి..

## శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా



**పామర్రు జూన్ 17 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గాను ఈనెల 18వ తేదీ బుధవారం పామర్రులోని శ్రీ కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా గల ఆరేపల్లి కళ్యాణ మండపంలో "జాబ్ మేళా" నిర్వహిస్తున్నట్లు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తెలిపార. ఈ అవకాశాన్ని నియోజకవర్గ పరిధిలోని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ జాబ్ మేళాలో హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ముక్కు ఫైనాన్సియల్ కన్సల్టింగ్ లిమిటెడ్, సుధీర్ టింబర్స్ ప్రైవేట్ లిమిటెడ్, బజాజ్ ఫిన్సర్వ్ లిమిటెడ్, టాటా క్యాపిటల్, కురాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసి, పేటిఎమ్ వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని ఉపాధి అధికారి డి.విక్టర్ బాబు వివరించారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసి, పీజి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని జూన్ 18న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration%లింక్‌లో తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమ్ లతో లేదా బయోడేటా ఫారాలతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 80743 70846, 63006 18985, 79813 68429 నంబర్లను సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి.నరేష్ కుమార్ వివరించారు.

## గుర్రపుడెక్క నిర్మూలనకు మందు పిచికారీ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఖరీఫ్సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో డ్రెయినేజీల్లో మురుగునీటి పారుదలకు ఇబ్బందులు లేకుండా గుర్రపుడెక్క నిర్మూలనకు మందు పిచికారీ పనులు ప్రారంభమయ్యాయి. చల్లపల్లి డ్రైనేజీ సబ్డివిజన్ పరిధిలోని బండిరేవుకోడు, గొర్రెకోడులలో మంగళవారం పనులు ప్రారంభించారు. చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్కుమార్, డీఈ జె. బాబూనాయక్, ఏఈ చిరంజీవిలు పనులను పర్యవేక్షించారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి




**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషిచేస్తోందని ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ అన్నారు. చల్లపల్లి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చల్లపల్లి, వక్కలగడ్డ రైతుసేవాకేంద్రాల వద్ద పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ కార్యక్రమాన్ని ప్రారంభించి చల్లపల్లి సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటికే రైతులకు పచ్చిరొట్ట, వరి విత్తనాలు సరఫరా చేయగా, ఎరువులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సూచనలు రైతులు పాటించి మంచి దిగుబడులు సాధించాలన్నారు. చల్లపల్లి ఏవో కె.మురళీకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు, రాయితీలను వివరించారు. ఘంటసాల శాస్త్రవేత్త డాక్టర్ లహరి, పశుసంవర్ధకశాఖ ఏడీఏ డాక్టర్ వెంకటరెడ్డిలు ప్రసంగించారు. కార్యక్రమంలో సర్పంచ్ వల్లూరు ఉమా, ఏఎంసీ సూపర్వైజర్ బి. తులసీదాస్, సొసైటీ సీఈవో తోట కృష్ణారావు, వీఏఏ సౌజన్య, రైతులు పాల్గొన్నారు.

## మండల అగ్రికల్చర్ అధికారిగా జి. సత్యనారాయణ



**వత్సవాయి జూన్ 17 మేజర్ న్యూస్ :** మండల అగ్రికల్చర్ అధికారిగా జి. సత్యనారాయణ మంగళవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం నుండి బదిలీపై రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే వివిధ పథకాలు గురించి రైతులకు వివరించి అర్హులైన వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఆల్వేజ్ రెడీగా ఉండాలని ప్రోత్సహిస్తున్న డెట్టాల్ ఫ్రెష్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అత్యంత పరిశుభ్రమైన బ్రాండ్స్ లో ఒకటి డెట్టాల్, కోలోన్ ఫ్రెష్, లైఫ్ ఫ్రెష్ సోప్ రకాలలో 12 గంటల తాజాదనాన్ని పరిచయం చేసింది. ఈ ఆఫరింగ్ పెరుగుతున్న వినియోగదారుల అవసరాన్ని తీర్చడానికి రూపొందించబడింది. డెట్టాల్ ఫ్రెష్ దుర్వాసన కలిగించే ఈ 99.9 శాతం క్రిములను తొలగించడం ద్వారా ఈ రోజూ కలిగే అసౌకర్యాన్ని పరిష్కరిస్తోంది. 12 గంటల వరకు తాజాగా ఉంచుతుంది. కాబట్టి వారు ఆత్మవిశ్వాసం కలిగి ఉంటారు. డెట్టాల్ కోలోన్ ఫ్రెష్ తో, యూజర్స్ ప్రేరేపించే, ఆకర్షణీయమైన సువాసన ఆనందిస్తారు. షవర్ చేసిన తరువాత తాజాదనం అనుభూతి చెందుతారు. డెట్టాల్ లైమ్ ఫ్రెష్ ఉత్సాహం, ఉల్లాసం కలిగించే నిమ్మ పరిమళం వెదజల్లుతుంది. కాబట్టి దీనిని రోజూ ఉండే బిజీ జీవితంలో, ఫంక్షన్స్ కోసం ఉపయోగించవచ్చని రెకిట్ హెల్త్ దక్షిణాసియా రీజనల్ మార్కెటింగ్ డైరెక్టర్ కనిక కల్రా తెలిపారు. డెట్టాల్ కోలోన్, లైమ్ ఫ్రెష్ తో, కేవలం తాజాదనం మాత్రమే అందించడం లేదు.. ప్రజలు ఆత్మవిశ్వాసం కలిగి ఉండేలా సహాయపడుతున్నాం అని ఆయన పేర్కొన్నారు...

# పాత ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు, సేవలు భేష్









## మహిళల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత

## రేపు, ఎల్లుండి గుంటూరు, తిరుపతిలో మహిళలకు అందుబాటులో ఉంటా

## జాతీయ మహిళా కమిషన్ సభ్యులు డాక్టర్ అర్చన మంజుందార్

**విజయవాడ బ్యూరో, జూన్ 17, మేజర్ న్యూస్ :** పాత ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు బాగున్నాయని, మోర్టాలిటీ రేటు కూడా తక్కువగా ఉందని జాతీయ మహిళా కమిషన్ సభ్యులు. డాక్టర్ అర్చన మజుందార్ తెలిపారు. మూడు రోజుల రాష్ట్ర పర్యటన లో భాగంగా మొదటి రోజు మంగళవారం సాయంత్రం విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రిని, వన్ స్టాప్ సెంటర్ ను జాతీయ మహిళా కమిషన్ సభ్యులు డాక్టర్ అర్చన మజుందార్ ఆధ్యంతం అన్ని మహిళా వార్డులను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ లో బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు డాక్టర్ అర్చన మజుందార్ మాట్లాడుతూ విజయవాడ, గుంటూరు, తిరుపతిలలో మూడు రోజుల పాటు పర్యటించి మహిళలకు పనిప్రదేశాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో పరిశీలిస్తామన్నారు. ఈ రోజు పాత ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు, సేవలు పరిశీలిస్తే చాలా బాగున్నాయని, ఇంకా చిన్న, చిన్న సమస్యలు ఏమైనా ఉంటే వాటిని సరిచేయాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఏ. వెంకటేశ్వరరావు కు సూచించానన్నారు. ఆసుపత్రి పరిసరాలు హైజీనిక్ గానే ఉన్నాయన్నారు. మహిళలకు వార్డుల్లో మంచి సౌకర్యాలు కల్పిస్తున్నారని, రోజువారీ బెడ్ షీట్స్ కూడా మారుస్తున్నారన్నారు. అదేవిధంగా మహిళల భద్రత, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. డాక్టర్స్ కూడా నిరంతరం అందుబాటులో ఉంటూ, మంచి టీమ్ వర్క్ తో ఇక్కడ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి లైగింక వేధింపులపై సిబ్బందిలో అవగాహన కల్పించాలన్నారు. ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండాలని సూపరిండెంట్ కు తెలియజేయగా ఇప్పటికే కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఆ కమిటీ మూడు నెలలకు ఒకసారి సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు.. మహిళలను లైంగికంగా వేధింపులకు ఏమైనా గురిచేస్తున్నారా, సౌకర్యాలు ఎలా ఉన్నాయి, వారు ఉపయోగించే టాయిలెట్స్ ఎలా ఉన్నాయి అని అధికారులను అడిగి తెలుసుకోవడంతోపాటు స్వయంగా పరిశీలించారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేయాలని పేషెంట్స్ కు, సిబ్బందికి సూచించారు. డాక్టర్స్ డ్యూటీ రూములు, పీజీ డాక్టర్ల సేఫ్టీ, డ్యూటీ సమయాల్లో సౌకర్యాలు వారిని అడిగి తెలుసుకున్నారు. మాకు సౌకర్యాలు బాగానే ఉన్నాయని పీజీ డాక్టర్లు తెలిపారు. బాలికలు, మహిళల రక్షణ కోసం, వారి సాధికారత కోసం మహిళా కమిషన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. మహిళలకు ఉపయోగపడే వన్ స్టాప్ సెంటర్ ను సభ్యులు పరిశీలించి బాధితులతో భేటీ అయ్యారు. అక్కడకు వచ్చే వారి కోసం ఏర్పాటు చేసిన వసతి, సౌకర్యాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డొమెస్టిక్ వైలెన్స్, పోక్స్ కేసులు, అట్రాసిటీ కేసులపై జాతీయ మహిళా కమిషన్ సభ్యులు సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ రాష్ట్రం నుంచైనా ఫిర్యాదులు వచ్చినప్పుడు ఆ రాష్ట్రంలో పర్యటించి మహిళల పరిస్థితి ఏవిధంగా ఉందో జాతీయ మహిళా కమిషన్ అంచనా వేస్తుందన్నారు. మహిళలు పనిచేసే ప్రదేశంలో ఎలా ఉన్నారో, అక్కడ వాతావరణం ఎలా ఉందో, వేధింపులకు ఏమైనా గురౌతున్నారో చూస్తారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భవతులకు, బాలింతలకు ఎలాంటి సౌకర్యం కల్పిస్తున్నారు, మోర్టాలిటీ రేట్ ఎలా ఉంది, డాక్టర్స్ బాగా చూస్తున్నారా లేదా అని ఈ రోజు పరిశీలించారన్నారు. విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు బాగున్నాయని తెలిపారన్నారు. మహిళల రక్షణ కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ పనిచేస్తామన్నారు. ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ కూడా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పాత ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ఏ.వెంకటేశ్వరరావు, ఆర్ఎమ్ వో లు డాక్టర్ శోభ, శ్రీనివాస రాజు, ఆసుపత్రి సిబ్బంది, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా, తదితరలు పాల్గొన్నారు.

# కళత్మాక యోగా అదరహో... విజేతలకు అవార్డుల పంపిణీ..



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 17, మేజర్ న్యూస్ :** యోగాంధ్ర 2025లో భాగంగా జిల్లాలో మూడు రోజుల పాటు వివిధ అంశాలలో యోగాసనాలపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి కళత్మాక యోగా పోటీలు అదరహో.. అనిపించాయని, న్యాయ నిర్ణేతల సమక్షంలో పారదర్శకంగా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. అంతార్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాంధ్ర 2025లో భాగంగా మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి చేసిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియలు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 18వ తేది బుధవారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్విహించడం జరుగుతుందన్నారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాలో యోగాసనాలకు సంబం ధించి పలు అంశాలపై గ్రామ, మండల, పట్టణ జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహించి జిల్లా స్థాయిలో విజేతల్కైన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి ఇబ్రహీంపట్నం మండలం గుటుపల్లి డాన్‌బాస్కో స్కూల్‌లో న్యాయ నిర్ణేతల సమక్షంలో రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. యోగా నృత్యం, యోగా చిత్రలేఖనం, యోగా ఫోటోగ్రాఫీ, యోగా స్లోగన్, వంటి అంశాలపై రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి సచివాలయ పరిధిలో ప్రజలకు యోగాసనాలపై శిక్షణ ఇచ్చామన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు 15 కేటగిరిలో జూనియర్, యంగ్, సీనియర్ గ్రూపులలో గెలుపొందిన విజేతలు మండల, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి చేరుకున్నార న్నారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, ఉన్న తాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొంటారని, అనంతరం సాంస్కృ తిక కార్యక్రమాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ అన్నారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డివో కె.చైతన్య, డిఇవో యు.వి. సుబ్బారావు ఉన్నారు.

# వినూత్న విధానాలతో గాలి నాణ్యతను పెంచుదాం

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 17, మేజర్ న్యూస్ :** ఆరోగ్య ఆంధ్ర సాకారానికి, కాలుష్య రహిత సమాజానికి మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండటం కీలకమని.. వినూత్న విధానాలతో విజయవాడ నగరం వాయు కాలుష్యం బారిన పడకుండా సమష్టి కృషి అవసరమని, ఇందుకు భాగస్వామ్య పక్షాలు చేయిచేయి కలపాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జాతీయ శుద్ధ వాయు కార్యక్రమం (ఎన్‌సీఏపీ) అమలుపై సమీక్షించేందుకు విజయవాడ నగర ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం జరిగింది. కాలుష్య నియంత్రణ, విజయవాడ నగరపాలక సంస్థ, రవాణా, పరిశ్రమలు తదితర శాఖలు వాయు నాణ్యతను పెంచేందుకు చేపట్టిన పనులు, వాటిలో పురోగతిపై సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణకు మార్గనిర్దేశం చేశారు. నగరం నలువైపులా హాట్‌స్పాట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ స్టేషన్ల డేటాను ఎప్పటికప్పుడు విశ్లేషించి.. దుమ్మూధూళీ వ్యాప్తి చెందకుండా, గాలిలో పీఎం10 సూక్ష్మ ధూళికణాలను లక్ష్యాల మేరకు తగ్గించే కార్యక్రమాలు పటిష్టంగా అమలయ్యేలా చూడాలన్నారు. 2024-25లో పీఎం 10 సూక్ష్మ ధూళికణాల పరిమాణం 64 '%స్త్ర/ఎ%గా నమోదైందని, దీన్ని బాగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలుష్య రహిత ప్రయాణానికి వీలుకల్పించేలా రహదారుల నిర్మాణం, పేవ్‌మెంట్ రహదారుల ఏర్పాటు, హరిత విస్తీర్ణం పెంపు, మెకానికల్ స్వీపర్ల వినియోగం, ఘన వ్యర్థాల నిర్వహణ, కాలువ గట్ల హరిత సుందరీకరణ వంటి చర్యలను ముమ్మరం చేయాలన్నారు.

### ఐటీఎంఎస్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ ద్వారా వాహనాల సాఫీ ప్రయాణంతో గాలి కాలుష్యం మోతాదును తగ్గించవచ్చని, ఇందుకు ఉపయోగపడే ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐటీఎంఎస్) పనులను రూ. 5 కోట్లతో చేపట్టడం జరిగిందని.. ఈ పనులను త్వరిగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. ఇష్టానుసారం రోడ్ల వెంబడి వాహనాలు పార్కు చేయకుండా పార్కింగ్ జోన్లు ఏర్పాటు చేయాలన్నారు. బ్యాటరీ వాహనాలతో పాటు పెద్దఎత్తున విద్యుత్, సోలార్ ఈ-రిక్షాలను ప్రోత్సహించాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో మరిన్ని వెర్టికల్ గార్డెన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. నగరాన్ని ఆదర్శవంతంగా నిలిపేలా ఆక్సిజన్‌పార్కు అభివృద్ధికి చొరవ చూపాలన్నారు. కాలుష్య కారకాలను వెదజల్లే వాహనాలను గుర్తించి, చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీటీపీఎస్ బూడిద, ఇతర కాలుష్య కారకాలను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జెన్‌కో అధికారులకు కలెక్టర్ సూచించారు.



### సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు అడ్డుకట్టవేయండి

ఎక్కడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగించకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని.. ముఖ్యంగా షాపింగ్ కాంప్లెక్సులు, షాపింగ్ జోన్లు, రైతు బజార్లపై దృష్టిపెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ నియంత్రణపై తీసుకున్న చర్యలు, ప్రత్యామ్నాయ మార్గాలపై అన్ని విభాగాలు నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. వీధి విక్రేతలకూ అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో పీసీబీ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాస్, డీసీపీ ఎం.కృష్ణమూర్తి నాయుడు, వీఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ప్రాజెక్టులు) పి.సత్యకుమారి, ఏపీఐఐసీ జెడ్ఎం కె.బాబ్జి, వీటీపీఎస్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, ఆర్‌టీవో ఆర్.ప్రవీణ్, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, డీఎస్‌వో ఎ.పాపారావు, డీఏవో డీఎంఎఫ్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# బొండాడను అభినందించిన ఎన్ యు జే,ఇండియా



మచిలీపట్నం మేజర్ న్యూస్ : మారుమూల పల్లె నుంచి మహోన్నత శిఖరాలు అధిరోహించి లక్షలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న డైనమిక్ పారిశ్రామికవేత్త బొండాడ గ్రూప్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ బొండాడ రాఘవేంద్రరావును నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా న్యూఢిల్లీ సంఘ జాతీయ ఉపాధ్యక్షులు బడే ప్రభాకర్ ఘనంగా సన్మానించారు. నాగాయలంక మండలం మారుమూలపల పర్రచివర గ్రామం నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగిన వారి పట్టుదల, కృషి, సేవాభావం నేటి యువతకు ఆదర్శం గా నిలిచాయని ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బొండాడ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఒక సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఈ మేరకు ఆయన సేవలను అభినందిస్తూ ఎన్ యు జె ఇండియా ఈ మేరకు శాలువాతో సత్కరించి సంఘ జ్ఞాపికను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే ఎన్ కుమార్ ఐఏఎస్, ఫార్మర్ చీఫ్ సెక్రటరీ బోండాడ రాఘవేంద్రరావు సేవా భావాన్ని ప్రశంసించారు. కేవలం తన ఎదుగుదలకే పరిమితంగా కాకుండా, వేదలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని బొండాడ సేవలను కొనియాడారు. తన సంపాదనలో కొంత భాగాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశ ప్రగతిలో ముందు వరుసలో నిలవాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీ రైల్వే శాఖ ఉన్నతాధికారి మెండు చక్రపాణి, మేనేజ్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అండాళ్ అమ్మిశెట్టి, రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ, మహిళా సాధికారతే లక్ష్యం

**మహిళలపై దాడులకు పాల్పడితే శిక్ష తప్పదు**

**మహిళా కమిషన్ 24 గంటలు వారికి అందుబాటులో ఉంటుంది**

**పది మంది సిబ్బంది దాటిన ప్రతి సంస్థలోనూ ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఏర్పాటు చేయాలి**

**బాలికల రక్షణ కోసం చర్యలు తీసుకుంటాము**

**జాతీయ మహిళా కమిషన్ మెంబర్ డాక్టర్ అర్చన మంజుందార్**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** బాలికలు, మహిళల రక్షణ, వారి హక్కుల పరిరక్షణ కు మహిళా కమిషన్ కృషి చేస్తుందని జాతీయ మహిళా కమిషన్ మెంబర్ డాక్టర్. అర్చన మజుందార్ అన్నారు. దేశంలో ఎక్కడ మహిళకు అన్యాయం జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతీయ మహిళా కమిషన్ మూడు రోజుల రాష్ట్ర పర్యటన లో భాగంగా మొదటి రోజు మంగళవారం విజయవాడలోని సిద్ధార్థ ప్రభుత్వ మెడికల్ కాలేజీ, పాత ప్రభుత్వ వైద్యశాలను జాతీయ మహిళా కమిషన్ మెంబర్ డాక్టర్. అర్చన మజుందార్ సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్చన మజుందార్ మాట్లాడుతూ బాలికలు, మహిళలపై దాడులకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. మహిళలను లైంగికంగా వేధింపులకు గురిచేసినా, దాడులు చేసినా మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది పనిచేస్తున్న ఏ వ్యాపార సంస్థలైనా, విద్యాసంస్థలైనా, కార్యాలయాలైనా ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆ కమిటీని సీనియర్ మహిళా ఉద్యోగిని ఆధ్వర్యంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళల రక్షణ కోసం 24 గంటలు మహిళా కమిషన్ అందుబాటులో ఉంటుందని, బాధితులు ఏ సమయమైనా తమకు ఫిర్యాదు చేయవచ్చని, తక్షణం చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలికలు, మహిళల రక్షణ కోసం, వారి సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. సిద్ధార్థ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఐసీసీ(ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ) ఏర్పాటు చేశారా లేదా అని జాతీయ మహిళా కమిషన్ మెంబర్ అర్చన మజుందార్ వాకబు చేశారు. వారం రోజుల్లో ఐసీసీ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే కళాశాలలో మహిళ రక్షణ చర్యలపై డిస్ ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని, హెల్ప్ లైన్ నెంబర్ లు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు, కళాశాల ఉద్యోగులు, ప్యాకల్టీల సమస్యలను మొదట ఐసీసీ కమిటీ లో పరిష్కరమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ మాట్లాడుతూ ఆయా సంస్థల్లో ఏర్పాటు చేసిన ఐసీసీ ద్వారా బాధిత మహిళకు న్యాయం జరగపోతే రాష్ట్ర, జాతీయ మహిళా కమిషన్ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి మహిళా ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా మహిళా కమిషన్ చర్యలు తీసుకుంటుందని వివరించారు. వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులతో పాటు ఏ రకంగానైనా మహిళలను వేధిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిద్ధార్థ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఏ. ఏడుకొండల రావు, ఐసీడీఎస్ అధికారులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం









**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి ఎంజి రోడ్ లో ఉన్న జోయలుక్కాస్ షో రూమ్ ను, మొగల్రాజపురం లో ఉన్న శారద ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆత్మకు సమతుల్యతను కలిగించే జీవన విధానం యోగా

**విజయవాడ, మేజర్ న్యూస్ :** యోగా అనేది కేవలం వ్యాయామంమాత్రమే కాదు, అది శరీరం, మనసు, ఆత్మకు సమతుల్యతను కలిగించే జీవన విధానం అని అంటున్నారు ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డా. పి. క్రిష్ణయ్య. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఏపి ఐఐసీ కాలనీలోని మున్సిపల్ పార్క్ లో ఆయన సిబ్బందితో కలిసి యోగా సాధన చే శారు. ప్రతి రోజు కొంత సమయం కేటాయించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు అవయవాలకు రక్త ప్రసరణ మెరుగ్గా అవతుందని పేర్కొన్నారు. నిత్యం ఏంతో ఒత్తిడి ని ఎదుర్కొనే వుద్యోగులు తమ కోసం తాము ఆలోచించుకుని ప్రతి రోజు యోగా చేస్తే అటు వృత్తిగతంగానూ , ఇటు వ్యక్తిగతంగానూ మేలని సూచించారు. ప్రభుత్వం యోగా మాసోత్సవం అమలు చేయమన్నది కదా అని తేలిగ్గా తీసుకోకుండా, ప్రతి ఒక్కరూ బాధ్యతగా యోగా సాధన చేస్తే త్వరలోనే మన రాష్ట్రం ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ అవుతుందిని కాంక్షించారు. మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమానికి చెందిన యోగా నిపుణుల సమక్షంలో యోగాసనాలు అభ్యసించడం ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిపీసీబీ వున్నతాధికారులు, జోనల్, ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల విస్తరణ, అవుటర్ రింగ్‌రోడ్‌లకు భూసేకరణ వేగవంతం చేయండి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడ – హైదరాబాద్ సెక్షన్ లో జాతీ య రహదారి ఎన్‌హెచ్ 65ను ఆరు లైన్ల రహదారిగా విస్తరణ, పెదన – విసన్నపేట 216ఎన్‌హెచ్ జాతీయ రహదారి విస్తరణ, మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణకు జాయింట్ ఇన్‌స్పెక్షన్ పనులను వేగవంతం చేసి నివేదికలను సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల విస్తరణ, అవుటర్ రింగ్ రోడ్‌లకు భూసేకరణ, మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణకు జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహణ వంటి పలు అంశాలపై మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా హైదరాబాద్ – విజయవాడ ఎన్ హెచ్ 65 రహదారికి సంబంధించి 226 కి.లో మీటర్ల ఆరు లైన్లల విస్తరణలో భాగంగా నందిగామ డివిజన్‌లోని జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగ్రంచిప్రోలు మండలాలలో జాతీయ రహదారుల అధికారులకు ఎన్‌జాయిమెంట్ సర్టిఫికెట్లకు సంబంధించి ప్రతిపాదనలు పంపవలసి ఉందన్నారు. అనుమంచిపల్లి, షేర్‌మహమ్మద్‌పేట, తోటచర్ల, భీమవరం గ్రామాలకు సంబంధించి ఆయా మండల తహాశీల్దార్లు ప్రతిపాదనలు సమర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెదన – విసన్నపేట 216 ఎన్‌హెచ్ జాతీయ రహదారి విస్తరణకు సంబంధించి జిల్లాలో విసన్నపేట తిరువూరు మండలాలలో 9 గ్రామాల నుండి ప్రతిపాదనలు రావాల్సి ఉండగా 5 గ్రామాలకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, మిగిలిన గ్రామాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని తిరువూరు ఆర్‌డివోకు సూచించారు. అవుటర్ రింగ్‌రోడ్ నిర్మాణానికి సంబంధించి జాతీయ రహదారుల అధికారులు అవసరమైన భూమికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని రికార్డులను పరిశీలించి 3ఏ రిపోర్టు తయారు చేసి పంపాలన్నారు. ఇందుకు సంబంధించి కంచికచర్ల, మైలవరం, జి. కొండూరు మండలాలలో 3ఏ ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జాతీయ రహదారి గ్రీన్‌ఫీల్డ్ ఎలైన్‌మెంట్ సంబంధించి 273 ఎకరాలకు గాను 243 ఎకరాలను సేకరించడం జరిగిందని మిగిలిన 30 ఎకరాల పట్టా భూమిని సేకరించేందుకు 3ఏ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి భూములను సర్వే చేసి 3డి రికార్డులను సమర్పించాలన్నారు. భూములను సర్వే చేసేందుకు సర్వేయర్లు అందుబాటులో లేకుంటే ఇతర మండలాల నుండి సర్వేయర్లను డిప్యూటేషన్‌పై నియమించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్‌డివోకు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ సూచించారు. సమావేశంలో విజయవాడ, నందిగామ, తిరువూరు ఆర్‌డివోలు కె. చైతన్య, కె. బాలకృష్ణ, కె. మాధురి, ఎన్ హెచ్ ఎఐ ప్రాజెక్ట్ డైరెక్టర్లు ఎం.విద్యాసాగర్ (విజయవాడ), ఎం రామాంజనేయ రెడ్డి (ఖమ్మం), టి. పార్వతీశం (అమరావతి), సంబంధిత మండలాల తహసిల్దార్లు ఉన్నారు.

# మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన శిక్షలు తప్పవు

## ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.కిషోర్ బాబు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని 3వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సత్యనారాయణపురం పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 50 మంది నిందితులను ఇటీవల కోర్టుకు హాజరుపరచిన నేపథ్యంలో, 7వ అదనపు న్యాయమూర్తి-కమ్-రైల్వే మెజిస్ట్రేట్ ఆర్సీ.శర్మ నిందితులపై కఠినమైన శిక్షలు విధించినట్లు 3వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సత్యనారాయణపురం ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.కిషోర్ బాబు మంగళవారం మీడియాకు తెలిపారు. కోర్టు తీర్పు ప్రకారం 47 మంది నిందితులకు తలసరి రూ. 10,000 చొప్పున జరిమానా, 3 మంది నిందితులు జరిమానా చెల్లించకపోవడంతో వారిని కోర్టు 7 రోజుల జైలు శిక్షకు ఆదేశించింది. మద్యం సేవించి వాహనాలు నడపడం కేవలం ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘన మాత్రమే కాదని, అది ప్రాణాంతకమైన నేరమని, ఇది రోడ్డుపై ప్రయాణించే అమాయకుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే తీవ్రమైన చర్య అని ఆయన అన్నారు. "మద్యం మత్తులో వాహనం నడపవద్దు - ఇది ప్రాణాలకు ముప్పు కలిగించే నేరమని, కఠినమైన జరిమానాలు, జైలు శిక్షలు తప్పవని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

## బండి రామకృష్ణకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన గద్దరాజు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జిగా పార్టీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో కృష్ణాజిల్లా సహకార కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ డీసీఎంఎస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న శుభ సందర్భంగా బండి రామకృష్ణకు పుష్పగుచ్ఛం అందించి జనసేన పార్టీ నగర అధ్యక్షులు గద్దరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గద్దరాజు మాట్లాడుతూ, బుధవారం సాయంత్రం సత్యా కన్వెన్షన్‌లో పదవి బాధ్యత స్వీకార అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగిందని గద్దరాజు పేర్కొన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు మూడు స్తంభాల సెంటర్ బైపాస్ రోడ్డు నుండి ర్యాలీగా బయలుదేరి చిట్టి పాలెం రోడ్డు సత్య కన్వెన్షన్ హాల్‌లో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వ వివిధ శాఖల మంత్రి, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు, జిల్లా సహకార సంఘ చైర్మన్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు,సర్పంచులు, కార్పొరేటర్లు, వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు వివిధ సంఘాల ప్రతినిధులు జన సైనికులు వీర మహిళలు పాల్గొంటున్నారని తెలిపారు.



## పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం మాది

### ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

**నందిగామ, జూన్ 17, మేజర్ న్యూస్:** రాజకీయాలకు అతీ తంగా సీఎం సహాయనిధి ద్వారా పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం తమదని స్థానిక ఎమ్మెల్యే, ఏపీ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో మంగళవారం నాడు నందిగామ నియోజకవర్గంలోని 23 మందికి సీఎం సహాయ నిధి ద్వారా రూ.15 లక్షల 23 వేల 007 రూపాయల చెక్కులను ఎమ్మె ల్యే అందజేశారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ..వైద్య పరంగా అధికంగా ఖర్చులు పెట్టుకొనే వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోం దన్నారు. పార్టీలకతీతంగా అందిస్తున్నట్లు తెలిపా రు. కార్యక్రమములో మునిసిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి, లబ్ధిదారులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ నేతల తప్పుడు ప్రచారాలతో...

# విద్యార్థులకు తీరని ద్రోహం

## ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, జూన్ 17, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో మంగళవారం నాడు తల్లికి వందనంపై బురద విషాన్ని ఖండిస్తూ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ..కనీసం తల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్ రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడడం సిగ్గుచేటు.వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారు. అంటే రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా. తాడేపల్లి ప్యాలెస్కు చేరాయా, జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుంది.కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా.67 లక్షల మంది విద్యార్థుల తల్లులకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం. ఇందుకోసం రూ.8,700 కోట్లు విడుదల చేశాం. పాఠశాలలు తెరిచేలోగా పథకం అమలు చేస్తామని మాట ఇచ్చాం... దానిని నిలబెట్టుకున్నాం. 1వ తరగతిలోనూ, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లోనూ చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం అమలు చేస్తాం. వీరు సుమారు 11 లక్షల మంది వరకు ఉన్నారు. వీరి డేటా అప్లోడ్ కాగానే డబ్బులు వేస్తాం.గత ప్రభుత్వంలో అమ్మ ఒడి నిధులు ఎప్పుడు పడతాయా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వేచి చూసేవారు.నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమయ్యాయంటే విద్యార్థులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది. విద్యార్థులు, వారు తల్లిదండ్రులు సంతోషంగా ఉంటే జగన్ రెడ్డి కో మాత్రం కల్లో నిప్పులు పోసుకుంటున్నారని తంగిరాల సౌమ్య మండిపడ్డారు.

## వేమవరం శ్రీకొండలమ్మ దేవస్థానంలో "యోగాంధ్ర"



**గుడ్లవల్లేరు జూన్ 17 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థా నంలో దేవదాయ ధర్మదాయ శాఖ కమీషనర్, కె. రామచంద్ర మోహన్ ఆదేశానుసారం యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా మంగళవారం ఉదయం 7 గంటల నుండి గుడ్లవల్లేరుకు చెందిన యోగా టీచర్ జ్యోతి జయరాం ఆధ్వర్యంలో ఈ యోగా కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు, దేవస్థానము సిబ్బంది, భక్తులు పాల్గొనినారు. ఆనాంతము ఆహ్లాదకరమైన వాతావరణములో ఈ కార్యక్రమము జరిగినదని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపినారు.

## చల్లపల్లి ఏవోగా మురళీకృష్ణ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండల వ్యవసాయశాఖ అధికారిగా కె.మురళీకృష్ణ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఘంటసాల ఏవోగా పనిచేసిన ఆయన బదిలీల్లో భాగంగా చల్లపల్లి ఏవోగా నియమితులయ్యారు. ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రామాల్లో పర్యటించి రైతుసేవా కేంద్రాలను సందర్శించారు. చల్లపల్లి మండల వ్యవసాయ సమాచారం తెలుసుకున్న ఆయన వీఏఏలతో సమావేశమై వారికి తగు సూచనలు, సలహాలు అందచేశారు.

# బండి రామకృష్ణ పదవి స్వీకరణ మహోత్సవానికి తప్పక రావాలి

### పలువురు కూటమి నేతలను కలిసిన జనసేన మండల అధ్యక్షులు, పెదయాదర సర్పంచ్ గళ్ళా తిమోతి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టబోతున్న మచిలీపట్నం జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ పదవి స్వీకరణ మహోత్సవానికి రావాల్సిందిగా పలువురు కూటమి నేతలను మచిలీపట్నం జనసేన మండల అధ్యక్షులు, పెదయాదర సర్పంచ్ గళ్ళా తిమోతి, వివిధ పంచాయతీల డివిజన్ ఇంచార్జిల బృందం ప్రత్యేకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ ఎంఎల్ఏ బోండా ఉమకి, రాష్ట్ర జనసేన అధికార ప్రతినిధి అమ్మిశెట్టి వాసుగారికి, గన్నవరం ఏ యం సీ గరికిపాటి శివశంకర్, గన్నవరం జనసేన పీ ఓ సీ చల్లమల్లశెట్టి రమేష్, పామర్రు జనసేన పీ ఓ సీ తాడిశెట్టి నరేష్, పెనమలూరు జనసేన, కూటమి సీనియర్ నాయకులను కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తోట భాస్కర్ రావు,సంకుల నాని, కొ క్కు లక్ష్మణ్, విన్నకోట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999